# చినకాకానిలో ఉచిత వైద్యశిబిరం



చినకాకానిలో వైద్యశిబిరంలో పరీక్షలు చేస్తున్న వైద్యుడు

**చినకాకాని (గ్రామీణమంగళగిరి), న్యూస్‌టుడే:** మండలంలోని చినకాకాని మండలపరిషత్తు ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఎన్నారై ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం బుధవారం జరిగింది. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచి ఏటుకూరి గంగాధరరావు ప్రారంభించారు. గుండెజబ్బులు, జనరల్ మెడిసిన్, స్త్రీలు, పిల్లల విభాగాల్లో వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఆసుపత్రి పి.ఆర్.ఒ. ఆర్.మధుసూదనప్రసాద్, మం.ప.ప్రా. సభ్యురాలు లింగినేని నాగలక్ష్మి, ఇ.ఒ.పి.ఆర్.ఆర్.డి. ఆచారి, గ్రామకార్యదర్శి ఆర్.శ్రీనివాసనాయక్ తదితరులు పాల్గొన్నారు.

**ఆత్మకూరులో..:** ఆత్మకూరులో పెదవడ్లపూడి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభకు సర్పంచి కొమ్మానాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. వైద్యాధికారిణి డి.హరిత డెంగీ వ్యాధిపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. మం.ప.ప్రా. సభ్యులు బొమ్ము శ్రీనివాసరెడ్డి, జాలాది జాన్‌బాబు, గ్రామకార్యదర్శి జి. అమరేష్, సూపర్‌వైజర్ ఎం.సీతమ్మ, ఎ.ఎన్.ఎం.లు జయలక్ష్మి, ఝాన్సీ, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.